## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ ముమ్మర తనిఖీలు తెరపైకి కీలక విషయాలు




**ఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ లోని పాకిస్థాన్ గూఢచర్యానికి సహకరించిన వారి విషయాలు వెలుగులోకి వస్తోన్న సంగతి తెలిసిందే! ఈ క్రమంలో ఇప్పటికే పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.. మరికొందరిని రిమాండ్ కు పంపినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో ఎన్ఐఏ ముమ్మర తనిఖీలు చేపట్టింది.అవును... పహల్గాం ఉగ్రదాడి అనంతరం పరిణామాల్లో పాక్ గూఢచర్యానికి సహకరిస్తున్న భారతీయుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. ఈ సమయంలో సుమారు 8 రాష్ట్రాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా... ఢిల్లీ, ముంబై, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. ఈ క్రమంలో... పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ తో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు చెందిన ఇళ్లు, ఆఫీసుల్లో ఎన్ఐఏ తనిఖీలు చేస్తోందని అంటున్నారు. ఈ దాడుల్లో పలు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ తనిఖీల్లో పలు ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు కొన్ని ఆర్థిక పత్రాలు ఎన్ఐఏ కి దొరికాయని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన అధికారులు... పాకిస్థాన్ నుంచి గూఢచర్యం రాకెట్ నడిపిస్తున్న ఆపరేటివ్ ల సమాచారాన్ని తెలుసుకోవడానికి వీటిని విశ్లేషిస్తామని పేర్కొన్నారు. ఇదే సమయంలో వీరికి గూఢచర్యానికి అవసరమైన ఆర్థిక సహకారాలు అందినట్లు అనుమానిస్తున్నారు!కాగా... ఇప్పటికే యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, సహ్ దేవ్ సింగ్, సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ మోతీరామ్ జాట్, రక్షణ శాఖలోని మెకానికల్ ఇంజినీర్ రవీంద్ర వర్మ, మాజీ మంత్రి పీఏ షాకుర్ ఖాన్, బిజినెస్ మేన్ షాజాద్ సహా పలువురిని దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్న సంగతి తెలిసిందే!

## దేశంలో పెరుగుతున్న కోవిడ్ కేసులు షాకింగ్ గా మరణాల సంఖ్య



**మహారాష్ట్ర:**సుమారు నాలుగేళ్ల క్రితం భారత్ తో పాటు ప్రపంచ దేశాలను వణికించిన కరోనా మహమ్మారి.. మరోసారి విజృంభిస్తున్నట్లు కనిపిస్తోంది! ఈ క్రమంలో వరుసగా రోజు రోజుకీ కేసుల సంఖ్య పెరుగుతూ ఉంది. ఈ క్రమంలో మహారాష్ట్ర, ఢిల్లీలో కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి! ఈ నేపథ్యంలో తాజాగా దేశంలో తొలి కోవిడ్ మరణం నమోదైంది.అవును... దేశంలో కోవిడ్ కేసులు రోజు రోజుకీ పెరుగుతున్నాయి! ఈ క్రమంలో తాజాగా ఢిల్లీలో శనివారం తొలి కోవిడ్ మరణం నమోదైంది. పేగు సంబంధ ఆపరేషన్ చేయించుకున్న ఓ 60 ఏళ్ల మహిళ కోవిడ్ సోకి మరణించినట్లు గుర్తించారు. ఈ క్రమంలో గత 24 గంటల్లో దేశంలోని వివిధ చోట్ల సుమారు నలుగురు కోవిడ్ వల్ల మరణించినట్లు తెలుస్తోంది.మరోపక్క కోవిడ్ కేసులు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 682 కేసులు నమోదయ్యాయి. దీంతో.. దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 3,3695కు చేరుకుంది. తాజాగా ఆరోగ్యశాఖ అధికారులు ఈ విషయాలను వెల్లడించారు. నాలుగు రోజుల్లోనే పలు రాష్ట్రాల్లో కేసులు వేగంగా పెరిగినట్లు చెబుతున్నారు.ఇందులో భాగంగా... కేరళ, ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని చెబుతున్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ... కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.ఇక రాష్ట్రాల వ్యాప్తంగా కేసుల సంఖ్య విషయానికొస్తే... అత్యధికంగా కేరళలో 1,336 కేసులు నమోదయ్యాయి. అనంతరం... మహారాష్ట్రలో 467, ఢిల్లీలో 375, గుజరాత్ లో 265, కర్ణాటకలో 234, పశ్చిమ బెంగాల్ లో 205, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్ లో 117, రాజస్థాన్ లో 51, పుదు చ్చేరి లో 25, హర్యానాలో 20, ఆంధ్రప్రదేశ్ లో 16, మధ్యప్రదేశ్ లో 10, గోవాలో 7 కేసులు నమోద య్యాయి.ఇదే సమయంలో... ఒడిశా, జమ్మూకశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో ఒక్కోచోటా మూడేసి కేసులు నమోదవ్వగా... అస్సాం, మిజోరాం రాష్ట్రాల్లో రెండేసి కేసులు తెలుస్తోంది.

## నారా బ్రాహ్మణి అసలు ఆసక్తి ఈ విద్యపైనే

**అమెరికా:**బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (బీఐఏసీహెచ్ అండ్ ఆర్.ఐ.) ట్రస్ట్ బోర్డు సభ్యు రాలి హోదాలో నారా బ్రాహ్మణి.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు సరైన అవగాహన లేకపోవడంతోనే అనారోగ్య సమస్యలతో తీవ్రంగా బాధపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తన ఆసక్తిని పంచుకున్నారు.అవును... బసవతరకం క్యాన్సర్ ఆసుపత్రి రజతోత్సవాల సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించే గైనకాలజికల్ అంకాలజీ లైవ్ ఆపరేటివ్ వర్క్ షాప్ ను శనివారం నారా బ్రాహ్మణి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పందించిన ఆమె... మహిళలు, ప్రధానంగా గ్రామీణ మహిళల ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించేందుకు ఆసుపత్రి తరుపున చేయూత అందిస్తామని తెలిపారు.ఇదే సమయంలో ఆసుపత్రి బోర్డులో ఉన్న ఏకైక మహిళగా.. క్యాన్సర్ తో బాధపడే మహిళల సమస్యలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నానని బ్రాహ్మణి తెలిపారు. ఈ నేపథ్యంలోనే తనకు ఆసక్తికరమైన విద్యపై స్పందించారు. ఇందులో భాగంగా.. తనకు వైద్యవిద్యపై ఆసక్తి ఉండేదని.. డాక్టర్ అవ్వాలనుకున్నట్లు తెలిపారు! తప్పని పరిస్థితుల్లో బిజినెస్ వైపు వెళ్లాల్సి వచ్చిందని అన్నారు!అయితే.. తాను వైద్యురాలిని కాలేకపోయినా బసవతారకం ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యురాలిగా విధులు నిర్వర్తించడం ద్వారా ఆ కోరిక తీరుతోందని ఆమె వివరించారు. ఈ సమయంలో... వైద్యులు శస్త్రచికిత్సలను చేయడంతోపాటు ఆపరేషన్ థియేటర్ నుంచి ప్రత్యక్ష ప్రసారం చేసి పలు విషయాలు ఆమెకు వివరించారు!

## బ్లడ్ డొనేషన్ కార్యక్రమం



**టుడే తెలంగాణ సూర్యాపేట :** ఆదివారం రోజు టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గౌరవ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఆదివారం రోజు సూర్యాపేట పట్టణంలో వారి నివాసంలో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో పాల్గొని బ్లడ్ డొనేషన్ చేసినటువంటి జిల్లా కాంగ్రెస్ నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ గారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

# యాదవులకు చట్టసభలలో 16 శాతం వాటా దక్కాలి

### తగుళ్ళ జనార్ధన్ యాదవ్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు






**టుడే తెలంగాణ : సూర్యాపేట**

యాదవులకు 16% వాటా దక్కాలి అని సూర్యాపేట జిల్లా కేంద్రంలో 60 ఫీట్ల రోడ్డు మహర్షి డిగ్రీ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం నాడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆదేశానుసారం జిల్లా నూతన కమిటీ నియమించి తగుళ్ళ జనార్ధన్ యాదవ్ మాట్లాడారు. ప్రకృతి ఒడిలో యాదవులు అధిక శాతం ఉంటూ, ప్రతి పంట పండిస్తూ, జంతువులను సాదుతూ, ఈ దేశానికి అన్నం పెడుతున్న యాదవులకు చట్టసభలలో ఈ పెద్ద పార్టీలు రాజకీయంగా మోసం చేస్తున్నాయి అని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఒక యాదవ కు మంత్రి పదవి ఇచ్చి, రానున్న రోజుల్లో ఎమ్మెల్సీలుగా ఆదికులను యాదవులనే తీసుకోవాలని, కార్పొరేషన్ చైర్మన్లుగా మరియు ప్రతి నియామకంలో యాదవులను అధిక శాతం పదవులు ఇవ్వాలని, లేనియెడల మా యాదవుల ఓటు బ్యాంకును మీరు కోల్పోతారని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా తెలియజేశారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవుల జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం ముఖ్య అతిథులుగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ ఆధ్వర్యంలో నియామకం జరిగింది. నూతన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షులు కోడి సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆరాల రమేష్ యాదవ్, కార్యదర్శి కమ్మాల లింగయ్య యాదవ్, కోశాధికారి దూబాని మల్లేష్, సలహాదారులు మన్నే యాదగిరి యాదవ్, కోడి శివ యాదవ్, పట్టణ అధ్యక్షులు గోంద్ర హరీష్ యాదవ్, ఉపాధ్యక్షులు గడ్డం శివ యాదవ్, ప్రధాన కార్యదర్శి గజ్జి గోపి యాదవ్, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు సుంకరబోయిన సతీష్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు భయ్యా ఉపేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు పగిడి ఉపేందర్ యాదవ్, మండల అధ్యక్షులు బొల్లం ప్రభాకర్ యాదవ్, ఉప్పల మధుసూదన్ యాదవ్, బోల్లక గణేష్ యాదవ్, గోర్ల అంజయ్య యాదవ్, నల్లబోతు అనిల్ యాదవ్, కోడి మల్లేష్ యాదవ్, అల్లంల శ్రీనివాస్ యాదవ్, గజ్జి నాగరాజ్ యాదవ్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ కు బిగ్ షాకిచ్చిన దేశాలు కొలంబియా వేరే లెవెల్



**ఢిల్లీ:**ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తోన్న పాకిస్థాన్ తీరును ఎండగట్టడానికి, ఆపరేషన్ సిందూరు గురించి వివరించడానికి భారత అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. భారత్ కు అనుకూలంగా, పాక్ కు షాకిచ్చేలా పలు దేశాలు స్పందిస్తున్నాయి. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెంట నిలుస్తామని హామీ ఇస్తున్నాయి.అవును... పాకిస్థాన్ ఉగ్రవాద అనుకూల తీరును ఎండగట్టడానికి వివిధ దేశాల్లో పర్యటిస్తున్న భారత ప్రతినిధుల బృందాలకు భారీ మద్దతు లభిస్తోంది. ఇందులో భాగంగా... ఉగ్రవాదంపై పోరాటం విషయంలో మీ వెంట నిలుస్తామంటూ ఆయా దేశాలు భారత్ కు స్పష్టమైన హామీ ఇస్తున్నాయి. ఈ సమయంలో కొలంబియా నిర్ణయం ఆసక్తిగా మారింది.ఇందులో భాగంగా... ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ లో జరిగిన ప్రాణ నష్టంపై కొలంబియా సంతాపం వ్యక్తపరిచిన సంగతి తెలిసిందే. అయితే.. తాజాగా సంతాపం వ్యక్తపరుస్తూ గతంలో వెలువరించిన ప్రకటనను కొలంబియా ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని అఖిలపక్ష పార్లమెంటరీ దౌత్య బృందానికి నేతృత్వం వహిస్తున్న శశిథరూర్ ధృవీకరించారు.అంతకముందు.. కొలంబియా విదేశాంగశాఖ మంత్రి రోసా యోలాండాతో శశిథరూర్ బృంధం భేటీ అయ్యింది. ఇదే సమయంలో.. పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులతోనూ భేటీ అయ్యింది. మరోపక్క.. ఇథియోపియా ఉప ప్రధాని ఆడెం ఫరాతోనూ భారత బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా స్పందించిన ఆడెం ఫరా... ఉగ్రవాద నిర్మూలనలో భారత్ తో కలిసి పనిచేస్తామని తెలిపారు.ఇదే సమయంలో... లాత్వియా దేశ విదేశాంగశాఖ మంత్రి ఆడ్రెజ్స్ విలుంసన్ తో డీఎంకే ఎంపీ కనిమొళి బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా స్పందించిన ఆండ్రేజ్స్... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ దేశం ఎప్పుడూ నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అలాగే.. ఐరాస లో లాత్వియా రాయబారి పిల్డెగోవిక్స్ తోనూ భారత బృందం భేటీ అయ్యింది.ఇదే క్రమంలో... బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ బృందం డెన్మార్క్ లో కొంతమంది ఎంపీలు, మాజీ మంత్రులు, దౌత్యవేత్తలతో సమావేశమైంది. ఇదే సమయంలో.. పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ లార్స్ క్రిస్టియాన్ బ్రాస్క్ తోనూ భేటీ అయ్యింది. ఈ సందర్భంగా స్పందించిన రవిశంకర్..


## బ్రిటిష్ ఎయిర్‌వేస్ భయం డబ్బులు పోయాయి ఫ్లైట్ మిస్సయ్యింది




**లండన్:**శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి లండన్‌కు వెళ్లే బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానాన్ని బుక్ చేసుకున్న ఒక ప్రయాణికుడికి ఎదురైన నిస్సహాయమైన అనుభవం సోషల్ మీడియాలో తీవ్ర కలకలం రేపుతోంది. మే 31న బయలుదేరాల్సిన తన ఫ్లైట్‌ను ఒక రోజు ముందుకు మార్చాలని ప్రయత్నించగా, ప్రయాణికుడికి డబ్బులు పోవడం, ఫ్లైట్ మిస్సవడం, మానసిక ప్రశాంతత కరువవడం వంటి దురదృష్టకర పరిణామాలు ఎదురయ్యాయి.

-ఏం జరిగిందంటే?ప్రయాణికుడు చెప్పిన వివరాల ప్రకారం, బ్రిటిష్ ఎయిర్‌వేస్ వెబ్‌సైట్‌లో తన ఫ్లైట్‌ను మే 30వ తేదీకి మార్చాలని ప్రయత్నించాడు. చేంజ్ ఫీజుగా ˇ150 చెల్లించేందుకు కార్డ్ డీటెయిల్స్ ఇచ్చి, ఆథరైజ్ చేయగానే, సిస్టమ్ క్రాష్ అయింది. ఈ మార్పుకు సంబంధించి అతనికి ఎటువంటి మెయిల్ రాలేదు, వెబ్‌సైట్‌లో కూడా ఎటువంటి కన్ఫర్మేషన్ కనిపించలేదు.ఈ దశలో, ఫ్లైట్ మార్పు జరగలేదని భావించిన ప్రయాణికుడు, తన అసలు ప్రణాళిక ప్రకారమే మే 31న ప్రయాణించేందుకు సిద్ధమయ్యాడు. కానీ ఆ రాత్రి చెక్-ఇన్ చేసేందుకు ప్రయత్నించినప్పుడు అసలు షాకింగ్ విషయం బయటపడింది. బ్రిటిష్ ఎయిర్‌వేస్ అతడిని ఇప్పటికే మే 30 ఫ్లైట్‌కు మార్చేసింది! అంతేకాకుండా, మార్పు ఫీజు ˇ150 కూడా అతని కార్డ్ నుంచి తీసుకుంది.-సహాయం కోరితే నిరాశేఈ అనూహ్య పరిణామంతో ప్రయాణికుడు తన ఫ్లైట్‌ను మిస్ అయ్యాడు. బ్రిటిష్ ఎయిర్‌వేస్‌ను సంప్రదించినప్పుడు, వారు అతని తప్పుగానే భావించి, కొత్త టికెట్ కొనేందుకు మళ్లీ డబ్బులు కట్టాలని వాదించారు. సిస్టమ్ ఎర్రర్‌కు స్క్రీన్‌షాట్ చూపించలేకపోయాడనే కారణంతో, బ్రిటిష్ ఎయిర్‌వేస్ బృందం ఎటువంటి సహాయం చేయలేమంటూ చేతులు దులిపేసింది.-నెటిజన్ల మండిపాటుఈ వ్యవహారంపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ప్రయాణికుడి చెప్పిన విషయాలు నిజమైతే, బ్రిటిష్ ఎయిర్‌వేస్ స్పష్టంగా తప్పు చేసింది. చెల్లింపులపై రశీదు ఇవ్వడం, ఫ్లైట్ మారినట్లు మెయిల్ లేదా మెసేజ్ ద్వారా ప్రయాణికుడికి సమాచారం ఇవ్వడం ఎయిర్‌లైన్ బాధ్యత అని పలువురు అభిప్రాయప డుతున్నారు. అంతేకాదు, అంతర్జాతీయ విమానాల్లో ఈ రకమైన సాంకేతిక లోపాలు తరచుగా జరుగుతున్నా, ఇలాంటి నిర్లక్ష్యం వలన ప్రయాణికులు మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.-చట్టపరంగా వెళ్లే అవకాశంప్రస్తుతం ఈ ప్రయాణికుడు లీగల్ యాక్షన్ వైపు మొగ్గు చూపే పరిస్థితికి వచ్చారు. ఈ ఘటన ఇతర ప్రయాణికులకు కూడా హెచ్చరికగా నిలవాలి. పెద్ద ఎయిర్‌లైన్స్ అయిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ నుంచి ఇటువంటి నిర్లక్ష్యం నిజంగా శోచనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ సంఘటన ఎయిర్‌లైన్స్ తమ సాంకేతిక వ్యవస్థలను మెరుగుపరచుకోవాల్సిన అవసరాన్ని, అలాగే కస్టమర్ సేవల్లో పారదర్శకతను పాటించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది.

## ఉగ్రకార్యకలాపాల వెనుక విజయనగరం సిరాజ్ లవ్ (ఫెయిల్యూర్) స్టోరీ



**ఢిల్లీ:**నిన్నటివరకూ ఆపరేషన్ సిందూర్ హాట్ టాపిక్ గా మారిన వేళ విజయనగరంలో సిరాజ్ ఉర్ రెహ్మాన్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పాకిస్థాన్ లో ఉండే వ్యక్తుల మద్దతుతో అతడు దేశవ్యాప్తంగా బ్లాస్ట్ లకు ప్లాన్ చేశాడనే విషయం తాజాగా వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. అయితే అతడు ఇలా మరడం వెనుక ఓ లవ్ స్టోరీ ఉందనే విషయం తెరపైకి వచ్చింది.అవును... విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అయితే.. ఇప్పుడు అతడు ఇలా మారడం వెనుక ఒక లవ్ (ఫెయిల్యూర్) స్టోరీ కూడా ఉందనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన లవ్ జీహాద్ కి పూర్తి వ్యతిరేకంగా ఉండటం గమనార్హం! సిరాజ్ బీటెక్ చదివేటప్పుడు తన మతానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడట. అయితే.. ఆమె అతడిని కాకుండా మరో వర్గానికి చెందిన యువకుడిని ప్రేమించింది. దీంతో... ముస్లిం యువతులను హిందూ యువ కులు ప్రేమ పేరిట ఉచ్చులోకి దించుతున్నారని.. ఇది "భగ్వా లవ్ ట్రాప్" అని సిరాజ్ ప్రచారం చేయడం మొదలుపెట్టాడు!ఇందులో భాగంగా.. దానికి వ్యతిరేకంగా పోరాడాలని సోషల్ మీడియా వేదికగా అతడు పలువురిని సమీకృతం చేయడం మొదలుపెట్టాడు. క్రమక్రమంగా ఈ కార్యకలాపాలను భారత్ పై యుద్ధమే లక్ష్యంగా అతడు స్థాపించినట్లు చెబుతున్న అల్-హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (అహిం) సంస్థ పేరిట నడిపించాడని చెబుతున్నారు. వాస్తవానికి హైస్కూల్ లో చదువుతున్నప్పుడు విజయనగరం జిల్లా కొత్తవలస సమీపంలోని ఓ మదర్సాకు సిరాజ్ తరచూ వెళ్తుండేవాడట. ఆ సమయంలోనే అతడికి ఉత్తరప్రదేశ్ కు చెందిన మౌలానా ఫజియాఖాన్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడని.. అతడి ప్రభావంతోనే సిరాజ్ లో చెబుతున్నారు.

## అమెరికాకు ఊహించని స్థాయిలో చైనా హెచ్చరికలు




**అమెరికా:**అమెరికా - చైనా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే! ప్రధానంగా ట్రంప్ రెండోసారి యూఎస్ ప్రెసిడెంట్ అయిన తర్వాత పరిస్థితులు మరింత వేడెక్కాయని అంటు న్నారు. ఈ సమయంలో తాజాగా అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ చేసిన వ్యాఖ్య లపై చైనా స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యింది. నిప్పుతో ఆడుకోవద్దంటూ మాస్ వార్నింగ్ ఇచ్చింది.అవును... సింగపూర్ లో జరిగిన అంతర్జాతీయ భద్రతా సదస్సులో మాట్లాడిన అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్.. చైనాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... భౌగోళిక, సముద్ర వివాదాల పరిష్కారంతో పాటు తైవాన్ విషయంలో చైనా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని అన్నారు. లాటిన్ అమెరికాపైనా చైనా కన్నేసిందని ఆరోపించారు.ఇదే సమయంలో.. భవిష్యత్తులో చైనా నుంచి వచ్చే ముప్పును, ప్రధానంగా తైవాన్ పై దాని దూకుడును ఎదుర్కోవడానికి అమెరికా విదేశాల్లో తన రక్షణను బలోపేతం చేస్తోందని పీట్ అన్నారు. తైవాన్ ను స్వాధీనం చేసుకునేందుకు చైనా దాని సముద్రజలాల్లో యుద్ధ విమాన నౌకలను మొహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలపై చైనా ధీటుగా స్పందించింది. ఇండో-పసిఫిక్ లో చైనా దూకుడు ప్రదర్శిస్తే దాన్ని అమెరికా అడ్డుకుంటుందంటూ పీట్ చేసిన వ్యాఖ్యలపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ స్పందించారు. ఈ సందర్భంగా.. పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలను తప్పుపడుతూ.. అమెరికాకు గట్టి హెచ్చరికలు చేశారు.ఇందులో భాగంగా... చైనాను అదుపు చేసేందుకు తైవాన్ సమస్యను అమెరికా తీసుకురావడం సరికాదని లిన్ జియాన్ పేర్కొన్నారు. అసలు తైవాన్ అంశం అనేది చైనా పూర్తి అంతర్గత వ్యవహారమని.. దీనిలో మూడో దేశం జోక్యం మానుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే.. నిప్పుతో ఆడుకోవద్దంటూ అమెరికాకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

